

ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గోరంట్ల మాధవ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ తండాల్లో తాగునీటి సౌకర్యం, రోడ్డు వసతి, శ్మశాన వాటికల లభివద్ధి కోసం ఎంపీ నిధులను మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఎంపీ గోరంట్ల మాధవ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోనే మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్యసాయి జిల్లాఅభివద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు దిశా కమిటీ సెక్రటరీ జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులు పనులు గుర్తించి వాటికి ఎంత నిధులు అవసరమో నివేదికల అందజేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాండ్స్ కింద జిల్లాలో 232 పనులు గుర్తించామన్నారు. ఇందులో రూ.13.90కోట్లకు ఆమోదం లభించిందన్నారు. ఇందులో 140 పనులు పూర్తికాగా, రూ.10.40 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, ఏఈలు, పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఓట్ల కొట్లాట..!

◆ ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు ◆ వేడెక్కుతున్న రాజకీయాలు



నాలుగేళ్లుగా ఓట్ల చేర్పులు, మార్పులపై ఎటువంటి హడావుడి లేదు. కాని ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఇప్పుడు అందరూ ఓటర్ల జాబితాపై పడ్డారు. రాజకీయపార్టీలు, నేతలు నిశితంగా ఓటర్ల జాబితాలను పరిశీలించుకునే పనిలోపడ్డారు. అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష టిడిపిల మధ్య ఓట్ల లెక్కింపుల్లో సాగుతున్న వివాదాలు తారా స్థాయికే చేరుతున్నాయి. దొంగ ఓట్లు చేరుస్తున్నారు... తమ ఓట్లు తొలగిస్తున్నారంటూ రెండు వైపుల నుంచి విమర్శలు, ప్రతి విమర్శలు చేయడమే కాకుండా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు వరకు వెళ్తున్నాయి.



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఓట్ల తొలగింపు, అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఓటర్ల తొలగింపుపై ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇది వరకే ఫిర్యాదు చేశారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం నేరుగా క్షేత్ర స్థాయి పర్యటన సైతం చేసింది. ఇందులో ఇద్దరు జిల్లా అధికారులు, ఇద్దరు విఆర్ఒలపై వేటు కూడా పడింది. నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను తొలగిచారన్న దానిపై ఈ చర్యలు తీసుకోవడంతో, ఆ పార్టీ శ్రేణులు మరింతగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించాయి. దీనిపై ఇప్పటికీ వైసిపి, టిడిపిల మధ్య మాటలయుద్ధం సాగుతూనే ఉన్నాయి. ఓటర్ల జాబితా తయారీలో లోపాలున్నాయని మరోమారు టిడిపి నాయకులు జిల్లా కలెక్టరుతోపాటు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇటీవలనే ఫిర్యాదు చేశారు. దొంగ ఓట్లు ఉన్నాయని, కొన్ని ఉన్నా తొలగిచారని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పరిశీలన పూర్తి స్థాయిలో జరపకుండా అలాగే ఉంచారన్నది టిడిపి చేస్తున్న ప్రధాన ఆరోపణ. ఈ అంశాన్ని ప్రధానంగా ఉరవకొండ నియోజకవర్గంలో పయ్యావుల కేశవ్ ఆరోపిస్తున్నారు. దీనికి ప్రతిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ప్రతి ఆరోపణలు పయ్యావుల కేశవ్‌పై చేస్తున్నారు. ఆయనే దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలుపొందారని ఆరోపిస్తున్నారు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసి ఆయన అనుకున్న విధంగా ఓటర్ల జాబితా ఉండే విధంగా చూస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో రాప్తాడుకు సంబందించి కూడా అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. 50 వేల దొంగ ఓట్లను పరిటాల సునీత చేర్చుకున్నారని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. అదే సమయలో వైసిపి నాయకులు దొంగ ఓట్లను చేర్చుకుని, టిడిపి ఓట్లను తొలగించారంటూ పరిటాల సునీత ఆరోపిస్తోంది. ఇక అనంతపురం నగరంలోనూ ఇదే రకమైన ఆరోపణలను మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి చేస్తున్నారు. ఇదే విషయంపై ఇటీవల ఆయన ఆర్డీవోకు వినతిపత్రం సైతం అందజేశారు. గుంతకల్లు నియోజకవర్గంలోనూ అక్కడి ఆర్డీవోకు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఇలా ప్రతి నియోజకవర్గంలోనూ ఓటర్ల జాబితాపై వాడివేడిగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నాయకుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నేడు, రేపు ప్రత్యేక శిబారాలను ఏర్పాటు చేసి రాజకీయ పార్టీలిచ్చే ఫిర్యాదులను, వినతులను స్వీకరించి వాటిని పరిశీలించి సవరించే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొంది. దీంతో ఈ రెండు రోజులు మరింత వాడివేడిగా ఈ ఓటర్ల జాబితా తయారీ సాగనుంది. అత్యధికంగా తొలగింపు ఓట్లు ఉన్నా, ఒకే ఇంటిలో పదికిపైగా ఓట్లు ఉన్నా వాటన్నింటినీ ప్రత్యేకంగ పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఆదేశించింది.



వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు

నేడు, రేపు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్‌మీనాకు వివరించారు. శుక్రవారం నాడు విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్వోలతో మాట్లాడారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫొటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మతులు, ఒక ఇంటి నెంబర్‌పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు, మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి వాటి తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా నేడు, రేపు ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ముసాయిదా ఓటర్ల జాబితాపై బిఎల్‌ఒలతో ప్రత్యేక శిబిరం నిర్వహించాలన్నారు. అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల నిమిత్తం అందిన దరఖాస్తు వివరాలను రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టి నమోదు చేయించాలన్నారు. పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్‌పై క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేసి పరిష్కారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, డిఆర్వో కొండయ్య, ఆర్డీవోలు కదిరి వంశీకష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్యరేఖ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్



సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం ముందు ధర్నా చేస్తున్న నిరుపేదలు

మండల పరిధిలోని పాలసముద్రం గ్రామానికి చెందిన నిరుపేదలు చేసుకున్న వ్యక్తిగత దరఖాస్తులను తక్షణమే ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ తక్షణం సచివాలయానికి రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, విషయం తెలుసుకున్న సచివాలయ కార్యదర్శి నాగరాజు అక్కడికి చేరుకొని నిరసనకారుల వద్ద అర్జీలు స్వీకరించి ప్రతి అర్జీని తహశీల్దార్‌కు పంపి సంబంధిత ఎండార్స్ మెంట్‌ను శనివారం సాయంత్రం లోపు ఇప్పిస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దరఖాస్తుదారులు మాట్లాడుతూ చెప్పిన హామీ మేరకు అమలు చేయకపోతే సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్దన్న, దరఖాస్తుదారులు రామలక్ష్మమ్మ, కదిరప్ప, అంజలి, షమీం, ఆనంద్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ముద్ర రుణాల కోసం ధర్నా

ప్రజాశక్తి-సోమందేపల్లి



కెనరా బ్యాంక్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న

మండల పరిధిలోని అర్హులందరికీ ముద్ర లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన స్థానిక కెనరా బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహించి మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రమైన కరువు నెలకొనడంతో ఉపాధి లేక కూలీలు వలస పోతున్నారన్నారు. ఉన్న కొద్దిపాటి మంది చిరు వ్యాపారాలైన పూలు, పండ్లు, టీ కొట్టు, టైలరింగ్, ఆటో, చేనేత వృత్తుల మీద ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. చిరు వ్యాపారులను, చేతి వత్తులను ఆదుకునేలా ప్రతి ఒక్కరికీ షరతులు లేని ముద్ర రుణాలు కనీసం రూ. 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ వ్యాపార, ఉపాధి అబివృద్ధి రక్షణ కోసం ముద్ర రుణాలు మంజూరు చేస్తామన్నారు. ధర్నాలో కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, మాదిగ దండోరా నాయకులు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు గంగరాజు, మాబు, కొండా వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బెస్త కిష్టప్ప, గీత కార్మిక సంఘం మండల నాయకులు ఈడిగ కిష్టప్ప, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు శీలా నారాయణస్వామి, కుమ్మరి కిష్టప్ప, ప్రభాకర్, వలి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణప్ప, కెవిపిఎస్ మండల నాయకులు రామాంజనేయులు, గోవిందప్ప, ఆవాజ్ మండల నాయకులు నజీర్, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి

రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

కార్డుదారులందరికీ రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్ఒ వంశీకృష్ణారెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని గోరంట్ల, కసిరెడ్డిపల్లి, తిప్పరాజుపల్లిని రేషన్ షాపులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కొందరు డీలర్లు తక్కువ తూకాలు ఇస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇకపై ఫిర్యాదులు అందితే వెంటనే వారి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డోర్ డెలివరీ వాహనాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎండియు ఆపరేటర్లు తప్పనిసరిగా రేషన్ సరుకులను కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి అందించాలని సూచించారు. తహశీల్దార్ రంగనాయకులు కొన్ని రేషన్ షాపులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

ఎన్నికల్లో గెలిచేందుకు వైసిపి అడ్డదారులు

ప్రజాశక్తి -పెనుకొండ



సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

రాబోయే ఎన్నికల్లో ఎలగైనా గెలిచేందుకు అధికార పార్టీ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తప్పుడు హామీలు, దొంగ ఓట్లు, విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి ఎన్నికల్లో లబ్ధి పొందాలని వైసిపి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్రకు తెరలేపిందన్నారు. ప్రతిపక్ష పార్టీలను ధ్యేయంగా చేసుకొని వాలంటీర్ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించుకుని స్థానిక వైసిపి నాయకులతో ఓట్లను తీసివేసేలా కుట్రలు పన్నుతున్నారు. కావున టీడిపి శ్రేణులు తమ వార్డుల్లో వారి ఓట్లతో పాటుగా టిడిపి సానుభూతిపరుల ఓట్లను ఒకటికి రెండు సార్లు సరిచూడాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డీవీ ఆంజనేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, మంజూనాథ్, మద్దిలేటి, బాబు రాము, వెంకటేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల మౌనదీక్ష

ప్రజాశక్తి-మడకశిర



నగర పంచాయతీ కార్యాలయం వద్ద మౌన దీక్ష చేపట్టిన సచివాలయం ఉద్యోగులు

వేతనాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం సచివాలయ ఉద్యోగులు స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ముందు మౌనదీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ నగర పంచాయతీ సిబ్బందికి దీటుగా విధులు నిర్వర్తిస్తూ, ప్రభుత్వ పథాకాలను ప్రజలకు అందజేస్తున్న సచివాలయ సిబ్బంది వేతనాల కోసం నగర పంచాయతీ అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుందని వాపోయారు. నెల నెలా సక్రమంగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే కమిషనర్ ప్రభాకర్‌రావు అక్కడికి చేరుకోగా వినతి పత్రం అందజేశారు. దీక్షలో నగర పంచాయతీ పరిధిలోని 6 సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకిరువైపులా ముళ్లపొదల తొలగింపు

ప్రజాశక్తి-రొద్దం



రోడ్డుకిరువైపులా ముళ్ల పొదలను తొలగిస్తున్న వైసిపి నాయకులు

ఇటీవల రెడ్డిపల్లి చెరువు కట్టపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయాన్ని స్థానిక వైసిపి నాయకులు ఎమ్మెల్యే శంకరనారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు చెరువుకట్టపై ముళ్లపొదలు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డుకి ఇరువైపులా ముళ్ల పొదలను తొలగించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో నాయకులు, అధికారులు వెంటనే జెసిబి ఏర్పాటు చేసి చెరువుకట్టపై ముళ్లపొదలు తొలగింపు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచి రత్నమ్మ, వైస్ ఎంపిపి రామంజనమ్మ, అశోక్‌రెడ్డి, రామంజి, ఉజ్జినప్ప, రఘురెడ్డి, వైస్ సర్పంచి హనుమంతరెడ్డి, డీలర్ వెంకటేశ్, యల్లప్ప, రామాంజి, కదిరప్ప, బాబాఫకృద్దీన్, కనంపల్లి బాబు, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు శింగనమల విద్యార్థులు

శింగనమల : ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన అంతర జిల్లాల క్రీడా పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అండర్-17 విభాగంలో పాఠశాలకు చెందిన ఎం.ఇమ్రాన్‌అలీ ద్వితీయ స్థానం సాధించాడు. బి.కార్తీక్ అండర్-14 అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. అదేవిధంగా ఆర్చరీ పోటీల్లో కె.గోవర్ధన్‌రెడ్డి నాలుగవ స్థానంలో నిలిచి త్వరలో గుజరాత్‌లోని నడయాడ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, మండల విద్యాశాఖాధికారులు నరసింహరాజు, శివప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.నందకుమార్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న యుటిఎఫ్ మండల కమిటీ సభ్యులు

మడకశిర మండల

యుటిఎఫ్ కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి-మడకశిర

మండల యుటిఎఫ్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఎంపిపి స్కూల్లో శుక్రవారం యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న సమక్షంలో గుడిబండ మండల మాజీ జిల్లా కార్యదర్శి డి.నరసింహప్ప ఎన్నికల పరిశీలకులుగా మండల యుటిఎఫ్ సభ్యులు సమావే శమై కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా ఈ.నరసింహమూర్తి, అధ్యక్షులుగా వివిఎం. మాలింగప్ప, సహాధ్యక్షులుగా ఓబన్న, సుదర్శన్, మహిళా ఉపాధ్యక్షురాళ్లుగా గిరిజమ్మ, నాగరత్నమ్మ, ప్రధాన కార్యదర్శిగా జోగప్ప, కోశాధికారిగా ఈశ్వరప్ప, జిల్లా కౌన్సిలర్లు, కార్యదర్శులు, ఆడిట్ కమిటీ సభ్యులు, గౌరవ సలహా సభ్యులు, సిపిఎస్ తాలూకా కమిటీ ఛైర్మన్, సెక్రటరీలను ఎన్నుకున్నారు. ఈ నెల 3వ తేదీ హిందూపురంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రత్యేక ఓటరు నమోదు

లేపాక్షి : మండల పరిధిలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమో దు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కేంద్రా ల్లో బిఎల్‌ఒలు అందుబాటులో ఉండి 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేస్తారని, మరణిం చిన వారి ఓట్లు తొలగించడం, ఓటరు కార్డులో తప్పులను సవరిస్తారని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-లేపాక్షి

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక హాస్పిటల్ నుంచి బస్టాండ్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి వెంకట చిరంజీవి మాట్లాడుతూ ఎచ్ఐవి బాధితుల పట్ల వివక్ష, చిన్నచూపు చూడరాదన్నారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం తరఫున జోనల్ సూపర్‌వైజర్ వెంకట్ మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమణ, జాగ్రత్తలు, మందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, గోవింద్‌రాజులు, సందీప్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ బాషా, అధ్యాపకులు హరిప్రసాద్, ఆదినారాయణ, క్రిష్టప్ప, పెద్దనాయుడు, శ్రీదేవి, శిరీష, సుబ్రమణ్యం, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిబండ : వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని జమ్మలబండ జడ్పి హైస్కూల్ విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హెచ్ఎం విశ్వనాథ్, హరీష్, ఎఎన్ఎం త్రిపుర, సిబ్బంది గాయత్రి, ఆశా వర్కర్లు సౌభాగ్య, గుండమ్మ, తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారి, ఉపాధ్యాయులు



నూతనంగా ఎన్నికైన సాంఘిక శాస్త్రం బోధకుల ఫోరం కమిటీ

సాంఘికశాస్త్రం బోధకుల ఫోరం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మడకశిర

మండల పరిధిలోని నీలకంఠాపురం జడ్పి హైస్కూల్‌లో శుక్రవారం మండలంలోని సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి అధ్యక్షతన సమావేశమై మండల ఎపి సాంఘిక శాస్త్ర బోధకుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.భూతన్న, అధ్యక్షుడిగా సి.నాగేంద్ర, సహాధ్యక్షులుగా పి.పవన్‌కుమార్, టి.రామాంజనమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రంగనాథరాజును ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బోధనలో ఎదుర్కొంటున్న అవరోధాలు, పని భారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ పరిశీలన

బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు చేపడుతున్న నిత్యావసర సరుకుల పంపిణీని తహశీల్దార్ యుగేశ్వరీదేవి, సిఎస్‌డిటి శారద శుక్రవారం పరిశీలించారు. ఎండియు వాహనాల ద్వారా సంజీవపురం,గంటాపురం, బత్తలపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం తదితర నిత్యవసర సరుకులు పంపిణీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం తదితర నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ జరుగుతోందా లేదా అని వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఎండియు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి విఆర్‌ఒ రాణా ప్రతాప్, విఆర్‌ఎలు నరసింహులు, రాజా, డీలర్లు ఎండియు సిబ్బంది పాల్గొన్నారు.

మెలకువలతో కూడిన విద్యాబోధన అవసరం

బుక్కపట్నం: ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యను బోధించాలని జిల్లావిద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తేరుబజార్ ప్రాథమిక పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. రెండవ తరగతి పాఠశాలలో విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి ఉపాధ్యాయులు నోటు పుస్తకాలు తనిఖీ చేశారా లేదా అని గమనించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులను గుర్తించి చదవడం రాయడం నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గోపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

3న యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

కదిరి టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా రెండవ కౌన్సిల్ సమావేశం ఈ నెల 3న, హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు కదిరి ఎమ్మార్సీ ప్రాంగణంలో కదిరి మండల విద్యాధికారి చెన్న కృష్ణతో పాటు వివిధ మండల స్థాయి నాయకులతో కలిసి యుటిఎఫ్ సమావేశానికి సంబందించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా ఆఫీస్ బేరర్స్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మల్లికార్జున, భార్గవ, సునీల్, బ్రహ్మేంద్ర, మధుసూదన్, నాగరాజు, మనోహర, మానస, అనిత, వెంగమ నాయుడు, రాంప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం అభివృద్ధికి కృషి చేయండి

కొత్తచెరువు : పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలని మానవహక్కుల సంఘం నాయకులు భాస్కర్‌నాయుడు కోరారు. ఈ మేరకు ఆయన తన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఒ బారన్‌సాబ్‌కు శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కేసాపురం గ్రామంలో పచ్చని చెట్లని నరకనీయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సమీపంలో పలుచోట్ల మొక్కలను నాటి పచ్చదన అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : మండలంలోని ఈదుల ముష్టురు గ్రామంలో కంది పంటలో పంటకోత ప్రయోగాలను శుక్రవారం నిర్వహించారు. ఎఎస్‌ఒ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రైతు లోకేష్ నాయుడు సాగు చేసిన కంది పంటలో ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఎఎ నికిత కుమారి, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని సుబ్బరాయన పల్లి గ్రామంలో చేపట్టిన ఆలయ నిర్మాణానికి టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ విరాళాన్ని శుక్రవారం అందజేశారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న రామస్వామి దేవాలయాన్ని తొలగించి దాని స్థానంలో గ్రామస్తులు పునర్నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా సామకోటి ఆదినారాయణ తనవంతుగా 20 వేల రూపాయలు అందజేశారు. దీంతో ఆలయ నిర్మాణ నిర్వాహకులు సామకోటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ సైనికుడు మహానంద, బొమ్మయ్య, కురుబ శివానంద లింగమూర్తి, ఆక్కులప్ప, సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

కదిరి అర్బన్ : ఎంపీడీవో కార్యాలయం నుండి మదనపల్లి రోడ్డును కలిపే బైపాస్ రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి ప్రజల కలను నెరవేరుస్తున్నామన్నారు. త్వరతిగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టరును అదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3న బిసి ఐక్యవేదిక సమావేశం

పుట్టపర్తి క్రైమ్ : జిల్లా బీసీ ఐక్యవేదిక సమావేశం పుట్టపర్తి లోని సాయి సదన్ అతిధిగృహంలో ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం అధ్యక్షుడు కొట్లాల శ్రీరామ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన బీసీల అభివృద్ధికి ఈ సమావేశం ద్వారా తగిన ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బీసీ నాయకులు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హత్యకేసు విచారణలో అధికారుల నిర్లక్ష్యం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు, బాధితులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం కొటిపి గ్రామంలో బోయ నాగరాజు హత్య కేసు విచారణలో స్థానిక పోలీసులతో పాటు తహశీల్దార్ సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిఐటియు నాయకులు రాము, ఎస్, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పార్వతమ్మతో పాటు మృతుడు నాగరాజు బంధువులు ఆరోపించారు. ఈ మేరకు వారు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నవంబర్ 3న బోయ నాగరాజును కొంత మంది ఒక పథకం ప్రకారం హత్య చేశారన్నారు. ఈ విషయం హత్య జరిగిన కొన్ని రోజులకు బయటకు వచ్చిందన్నారు. దీంతో స్టేషన్ల చుట్టూ తిరిగినప్పటికి న్యాయం జరగక పోతే గత నెల 18న తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తే పోలీసులు కేసు నమోదు చేసి, మృత దేహాన్ని బయటకు తీసి పంచనామా చేశారన్నారు. పంచనామా జరిగి 11 రోజులు గడిచినప్పటికి మృత దేహం నుంచి సేకరించిన శాంపిల్స్‌లను ఇంత వరకు ల్యాబ్‌కు పంపలేదన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్‌ను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని విమర్శించారు. మెడికల్ సూపరింటెండెంట్‌ను అడిగితే పోలీసులు రిపోర్టు ఇవ్వక పోవడంతో తాము ల్యాబ్‌కు పంపలేదని అంటున్నారన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. అయితే నాగరాజును పక్కాగా పథకం ప్రకారం హత్య చేశారని విమర్శించారు. ఈ హత్యను రెవిన్యూ, పోలీసు అధికారులు సాధారణ మరణంగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై హత్యకేసు నిందితులు ఇప్పటికే గ్రామంలో ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. అధికారులకు ఎవరికి ఇవ్వాల్సిన వాటా వారికి ఇచ్చామని దిక్కున్న చోటుకు పోవాలని చెప్పుకుంటు తిరుగుతున్నారని వారు ఆరోపించారు. ఇచ్చిన ఫిర్యాదులను సైతం అధికారులు తారు మారు చేస్తున్నారని విమర్శించారు. కుల ఆధిపత్యం కోసం జరిగిన ఈ హత్యపై ఉన్నతాధికారులతో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం జరగక పోతే రాష్ట్ర హై కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ సమావేశంలో మృతుడి తండ్రి నారాయణప్ప, అత్త గంగమ్మ, మామ సోమయ్య, అన్న బాలయ్య, అక్క కవిత, బాబాయ్ గంగప్పతో పాటు బంధువులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ధర్మవరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



రైల్వే ఓవర్ బ్రిడ్జి కి నిర్మాణ పనుల శిలాఫలకం ఆవిష్కరణ

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

అభివృద్ధిలో ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతంగా నిలుపుతామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శివానగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.50 కోట్ల వ్యయంతో కదిరిగేట్ నుండి మార్కెట్ యార్డు వరకు నూతనంగా నిర్మించబోయే ఫోరైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం సేతుబంధన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 9 ఆర్‌వోబీలు మంజూరు చేస్తే అందులో ధర్మవరం ఆర్వోబీ ఒకటి అన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.30కోట్లు నిధులు ఆర్‌వోబీ కింద ఇళ్లు కోల్పోయేవారికి భూసేకరణ చట్ట కింద మంజూరు చేసిందన్నారు. మొత్తం 900మీటర్ల పొడవున ఫోర్న్ ఆర్ వోబీని నిర్మించడం జరిగిందని ఇందుకు సంభందించి బెండర్ల ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఆర్ వోబీ నిర్మాణంలో భాగంగా 132మంది నిర్వాసితులకు గానూ 65 మందికి పరిహారం అందించడం జరిగిందని, 25 మందికి త్వరలోనే పరిహారం అందించేలాగా సీఎఫ్‌ఎంఎస్ చేయడం జరిగిందని అన్నారు. మరికొంత ఆర్వోబీ వద్దంటూ కోర్టుకు వెళ్లారని, వారంతా పట్టణ అభివృద్ధి దృష్ట్యా కేసు వెనక్కు తీసుకోవాలని కోరారు. వారికి చట్ట పరిధిలో ఎంతవరకు సాయం అందించాలో అంత సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కదిరిగేట్ ఆర్వోబీ పనులు పూర్తవ్వగానే రేగాటిపల్లి రైల్వేగేట్ వద్ద ఆర్వోబీ నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ రెండ్ ఆర్వోబీలు పూర్తయితే ధర్మవరం పట్టణం ముఖ చిత్రం మారిపోతుందన్నారు. ఆర్వోబీ కింద ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్లి పూలమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. పరిహారం పెంచాలంటూ కొంతమంది నిర్వాసితులు ఎమ్మెల్యేకు చెప్పడంతో సాధ్యమైనంత వరకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యుగేశ్వరిదేవి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి. పట్టణాధ్యక్షులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాల్ రెడ్డి,కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, శంకర తేజేశ్వర్, గోరకాటి పురుషోత్తం రెడ్డి,అత్తర్ జిలాన్ భాష,కేతా లోకేష్, జెసిబి రమణ, కడపరంగస్వామి,గజ్జల శివ,చింతఎల్లయ్య, మారుతి ప్రసాద్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సీన, నాయకులు కాచర్లఅంజి,ఈశ్వర్ రెడ్డి, చాంద్‌బాషా, జమీర్ అహ్మద్, తోపుదుర్తి వెంకట రాముడు, కాలంగిశీన, అజంతాకృష్ణ, బైముతకరమణ, బాలం గోపాల్,చెలిమి పెద్దన్న, కత్తె పెద్దన్న, దాసు నాయక్, పరంధామ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రవీంద్రారెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

వైసిపి హయాంలో ప్రజల వద్దకే పాలన

ప్రజాశక్తి-రొద్దం

ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌దే అని ఎమ్మెల్యే శంకరనారాయణ తెలిపారు. మండల పరిధిలోని కోగిర గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా 'సంక్షేమ పథకాల బోర్డ్'ను, వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైసిపి బ్రౌచర్లను పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఎంపిపి చంద్రశేఖర్, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కలిపి శ్రీనివాసు లు, ఎన్.నారాయణరెడ్డి, సర్పంచి రమాదేవి, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని కమ్మవారిపల్లి సచివాలయంలో సర్పంచి మనిశివశంకర్ రెడ్డి అధ్యక్షతన 'వె ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును, తర్వా వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, సీనియర్ నాయకులు, శివశంకర్‌రెడ్డి, అంగడి నారాయణరెడ్డి, కొత్త వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, వెంకటరంగారెడ్డి, పాలసముద్రం మూర్తి, రామిరెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండల పరిధిలోని కె.శివరాం గ్రామ సచివాలయంలో సర్పంచి మంజుల చితప్ప ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డ్‌ను, అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి నాగముని, పంచాయతీ కార్యదర్శి నరేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి జగనన్నకు అండగా నిలవాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తంబాపురం గ్రామ సచివాలయంలో సర్పంచు సానే జయచంద్రారెడ్డి అధ్యక్షతన "వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దివాకర్, కార్యదర్శి అలువేలు మంగమ్మ. వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ కర్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వైసిపి విఫలం : టిడిపి

ప్రజాశక్తి - కొత్తచెరువు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. కొత్త చెరువులోనే దర్గా వీధి ముస్లిం కాలనీలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ సబ్సిడీ పథకాల పేరుతో రాష్ట్రానికి రెండున్నర లక్షల కోట్ల రూపాయలు అప్పులు మోపారని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. సర్పంచులకు కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే వాడుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, బోయరాజు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : జగన్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇర్షాద్, తెలుగుయువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలేశ్ ఆరోపించారు. విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో అనే కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను విద్యార్థులకు పంపిణీచేశారు. అసమర్థప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి డేరంగులప్రతాప్, నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు బోగం వినోద్, నాగరాజు పాల్గొన్నారు.

నల్లచెరువు : రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు వారు మండలకేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు టిడిపి రూపొందించిన మినీ మేనిఫెస్టో గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాబూసాబ్, మండల కన్వీనర్ రాజశేఖర్, నాయకులు అంజినప్ప, శ్రీనివాసులు, గుత్తి చంద్రశేఖర్, మల్లికార్జున, సురేంద్ర రావు, పులిరామచంద్ర, కొత్తపల్లి నారాయణ, ఆది, అంజి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) మండల కమిటీని ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవం ఎంపిక చేసి ప్రకటించారు. మండల అధ్యక్షులుగా ఎం. ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా ఎన్.జనార్దన్‌బాబు, గౌరవాధ్యక్షులుగా పి.అమర్‌నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి. తులసి, పి.వేణుగోపాల్, కోశాధికారిగా ఎం.వెంకటకిశోర్, జిల్లాకౌన్సిలర్లుగా పి.విజయభాస్కర్, ఎస్.రమీజాబితోపాటు కార్యవర్గసభ్యులను ఎంపిక చేశారు.

హోల్‌సేల్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలోని నూతన మార్కెట్ ముందర పరగి బస్టాండ్‌లో నూతనంగా నిర్మాణం చేసిన హోల్ సేల్ కూరగాయల మార్కెట్‌ను వైసిపి నాయకులు వేణురెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల వ్యాపారులతో పాటు హోల్‌సేల్ వ్యాపారులకు అవసరమైన అన్ని సౌకర్యాలను తామ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబివుల్లా, మార్కెట్ అసోసియేషన్ నాయకులు బాషా, షనావాజ్, బాలాజీ, మంజునాథ్, బాల, రహీం తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను పూర్తిస్థాయిలో తొలగించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

దొంగ ఓట్లు సమాజానికి హానికరమని, ధర్మవరం నియోజకవర్గంలో 25వేలకు పైగా దొంగ ఓట్లను ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి, ఈఆర్వోకి అందించినప్పటికి వాటిని తొలగించడంలో అలసత్వం వహిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధర్మవరం నియోజకవర్గంలో దొంగ ఓట్లను నిర్మూలించాలని 2019 నుండి తాము పోరాటం చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 25 వేల దొంగ ఓట్లు ఉన్నాయని తమ శ్రేణుల ద్వారా డోర్‌టు డోర్ సర్వే జరిపి దొంగ ఓట్లను ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి, ఈఆర్వోకి అందించామని చెప్పారు. ఇందుకు స్పందించిన ఎన్నికల సంఘం తమ సిబ్బందితో విచారణ జరిపి దొంగ ఓట్లు ఉన్నది నిజమేనని తేల్చిందని అన్నారు. వీటిలో 5వేలు దాకా డెత్. 10వేలు పర్మినెంట్ షిఫ్టింగ్, 4వేలు ఓట్లు రెండు ప్రాంతాల్లో ఓటు కల్గి ఉన్నట్లు ఎన్నికల సంఘం నిర్ధారించిందన్నారు. అయితే ఇప్పటికి ఆ 25వేల దొంగ ఓట్లను తీసివేయడంలో బీఎల్వోలు అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం బీఎల్వోలు కొత్త ఓటరు నమోదు చేసే ప్రక్రియలో ఉండి దొంగ ఓట్లను తీసివేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. బీఎల్ వోలు కొత్త ఓటర్లు నమోదు చేసే ప్రక్రియలో నిభంధనలు పాటించడం లేదన్నారు. కొత్త ఓట్లు ఎక్కించేటప్పుడు డోర్ టుడోర్ సర్వే చేయకుండా గ్యాస్ బిల్, డోర్ నంబర్ ఆధారంగా ఎక్కించడం వలన మరిన్ని దొంగ ఓట్లు చేరే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మించిన కేతిరెడ్డి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వైఎస్సార్ కాలనీలలో పునాదులకు ఓట్లు ఎక్కించారని ఇటీవల టీడీపీ నాయకులు ఆరోపించారని అన్నారు. అయితే వాస్తవానికి 2019లో పునాదులకు, ఖాళీస్థలాల ప్లాట్ నంబర్లకు ఓట్లు ఎక్కించారని ఆధారాలతో సహా బయటపెట్టింది తానేనని అన్నారు. స్థానికంగా ఉండేవారికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ధర్మవరంలో నివాసం ఉంటే ఎక్కడ ఎన్నికల్లో ఓడిపోతామోనన్న భయంతో ఎప్పుడో ఓసారి. ధర్మవరం వచ్చి వెళ్తూ ఓటు హక్కు కావాలంటే ఎలా వస్తుందని ప్రశ్నించారు.



దొంగ ఓట్లపై ఆధారాలు చూపుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

నేరాలు ఘోరాలు

మహిళ ఆత్మహత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళ తాను వైద్యచికిత్సలు చేయించుకోవడానికి వెళ్తున్నానని ఇంటిలో చెప్పి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబందించి వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన కష్ణయ్య, రంగమ్మ (57) దంపతులు కూలిమగ్గం నేసుకుంటూ జీవించేవారు. రంగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురైన రంగమ్మ గురువారం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చూపించుకుని వస్తానని బయటకు వచ్చింది. అయితే రాత్రి అయినా ఆమె రాక పోవడంతో తెలిసిన వారింటికి వెళ్లి ఉంటుందని కుటుంబసభ్యులు బావించారు. శుక్రవారం ధర్మవరం చెరువు సమీపంలోని శివాలయం సమీపంలోగల మొదటి మరువ వద్ద చెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వన్ టౌన్ పోలీసులు మృతురాలి ఫొటోను వాట్సాప్‌లో పోస్టు చేశారు. గమనించిన రంగమ్మ కుటుంబసభ్యులు చెరువు వద్దకు వచ్చి ఆమెను గుర్తుపట్టారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ పత్రాల కేసులో నిందితుడు అరెస్టు

కదిరి టౌన్ : కదిరి కోర్టు లో నిందితులకు జామీను పత్రాలు నకిలీ సీళ్లు తయరు చేసి ఇచ్చి కోర్టుని తప్పుదోవ పట్టించిన కేసులో పరారీలో ఉన్న ప్రధాన సూత్రదారి సంపంగి భాస్కర్ అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ నారాయణరెడ్డి తెలిపారు కదిరి అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్‌లో సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సిఐ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జెన్నే వెంకట శివ, కూటగుల్ల బావయ్యలను గతంలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా ఆ కేసులో ప్రధాన నిందితుడి సంపంగి భాస్కర్ తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కదిరి టౌన్, మదనపల్లి రోడ్ నాగిరెడ్డి పల్లి పెట్రోల్ బంకు దగ్గర భాస్కర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుండి దొంగ సర్టిఫికెట్లు తయారు చేయడానికి వాడిన 14 నకిలీ సీళ్ళు, ఇంకు ప్యాడు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండు విధించడముతో నిందితుడిని కదిరి సబ్ జైలుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో ఆవుమృతి

చిలమత్తూరు : మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో కుమ్మర గంగప్పకు చెందిన పాడి ఆవుపై గుర్తు తెలియని వ్యక్తులు నరికి చంపిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. దీనిపై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సుమారు రూ.80 వేలు విలువ చేసే ఆవును ఉద్దేశ్య పూర్వకంగానే నరికి చంపారనిపలువురిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్పీ

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శ్రీ సత్య జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పుట్టపర్తి స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతను కాపాడే పోలీస్ సిబ్బందికి సమస్యలు ఉంటే వాటిని తీర్చే బాధ్యత జిల్లా పోలీస్ అధికారిగా తనపై ఉందన్నారు. జిల్లా పరిధిలోని పోలీస్ సిబ్బంది వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, ఆర్‌ఐ టైటస్, రాజశేఖర్ రెడ్డి, ఆర్‌ఐలు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ధర్మవరం టౌన్ : ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణీకురాలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆర్టీసీ అధికారులు బాధితురాలికి అందజేశారు. గుత్తిమండలం రాయలచెరువు గ్రామానికి చెందిన బాగ్యలక్ష్మీ ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో కర్నూల్ నుండి వస్తుండగా గుత్తిలో అనంతపురం రావడానికి ఎక్కింది. అయితే ఆమె బస్సులో రూ.7వేలు విలువ చేసే సెల్‌ఫోన్ వదిలేసి వెళ్లింది. నాలుగు రోజుల తరువాత కండక్టర్ నూర్మహమ్మద్‌కు ఈ ఫోన్ బస్సులో దొరికింది. దీంతో కండక్టర్ దొరికిన సెల్‌ఫోన్‌ను ఆర్టీసీ అధికారులకు అందజేశారు. సెల్‌ఫోన్ ద్వారా ఆమె అడ్రసును తెలుసుకుని సమాచారం అందించారు. ఈ క్రమంలో శుక్రవారం ప్రయాణీకురాలు బాగ్యలక్ష్మికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, ఉద్యోగులు సుమోశీన తదితరులు సెల్‌ఫోన్ అందజేశారు.

బాల్య వివాహాలు, రక్తహీనతపై అవగాహన

హిందూపురం : పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం సిఐడిఎస్ సిడిపిఒ రెడ్డి రమణమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, రక్తహీనతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మురళి మోహన్ అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌బిసిసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ కిశోర బాలికలకు రక్త హీనత గురించి వివరించి దానికి సంబంధించిన కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలనీ ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098,100, 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శాంతి, అనిత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలోని చంద్రబాబునగర్‌కు చెందిన వెంకటేశ్ శుక్రవారం మృతిచెందాడు. దీంతో విశ్వదీపా సేవాసంఘం వ్యవస్థాపకుడు కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి మృతుని కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో మృతుని కుటుంబసభ్యులు గణేశ్, విజయ్, సుగుణ, నిర్మల, వరలక్ష్మీ, సు బ్రమణ్యంల సహకారంతో విశ్వదీపా సేవాసంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వనివారణ సంస్థ, హైదరాబాద్ ఎల్విప్రసాద్ కంటి ఆస్పత్రి టెక్నీషియన్ నాగరాజులు మృతుని నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘం అధ్యక్షుడు గాజులసురేశ్, సెక్రటరీ టీసీశేఖర్ రెడ్డి, మాధవ, కేశవరెడ్డి పాల్గొన్నారు.

అనుమతులను వేగవంతం చేయండి

హిందూపురం : పురపాలక సంఘ వ్యాప్తంగా భవన నిర్మాణాదారులు అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తుల ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని పురపాలక సంఘ అనుమతులు పొందిన ఇంజనీర్లకు కమిషనర్ ప్రమోద్ కుమార్ సూచించారు. ఈ విషయంపై వారితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘంలో భవనాల నిర్మాణాలను చేపట్టే దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో చేయాలన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఎసిపితో సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

హిందూపురం : పురపాలక సంఘ వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణలో శానిటేషన్ సెక్రేటరీలు, మేస్త్రీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం తెల్లవారు జామున పురపాలక సంఘంలోని 1, 2, 3వ డివిజన్లలో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలన చేశారు. అదే విధంగా శుక్రవారం ఉదయం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై కమిషనర్ తన చాంబర్‌లో శానిటేషన్ సెక్రేటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆలయంలో టికెట్ల ధర పెంపు అన్యాయం

కదిరి అర్బన్ : ఖాద్రీ నరసింహస్వామి ఆలయంలో పలు వాటిని టికెట్ ధరను పెంచడం అన్యాయమని కాంగ్రెస్ నాయకులు నచ్చు బాలకృష్ణ యాదవ్ విమర్శించారు. గత మార్చి నెలలో ఇచ్చిన జీవో ప్రకారం కేశఖండన టికెట్ పెంచుతున్నామని పెంచిన రేటు శుక్రవారం నుంచి అమలులోకి వస్తుందని ఆలయ అధికారులు తెలపడంపై కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ యాదవ్ అభ్యంతరం తెలిపారు. కేశఖండన ద్వారా వచ్చు తలనీలాలు వేలంపాట నిర్వహిస్తే లక్షల రూపాయల ఆదాయం దేవస్థానానికి వస్తోందన్నారు. ఇది చాలదన్నట్లు భక్తులు తలనీలాలు సమర్పించడానికి టికెట్ ధరను పెంచడం అన్యాయమన్నారు. అదే విధంగా దేవస్థానం బయట పాదరక్షలు ఉంచడానికి కూడా అధిక ధరను వసూలు చేస్తున్నారని విమర్శించారు. సౌకర్యాలు కల్పించలేని అధికారులు ధరల పెంపునకు మాత్రం ముందుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు . పెంచిన ధరలను వెంటనే తగ్గించి భక్తులకు ఆర్థిక భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

పాత్రికేయుని కుటుంబానికి ఆర్థికసాయం

పెనుకొండ : సీనియర్ పాత్రికేయుడు రవూఫ్ శుక్రవారం అకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు బ్రహ్మసముద్రం శ్రీనివాసులు ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు అందజేశారు. రవూఫ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

లేపాక్షి : మండల పరిధిలోని పులమితి పంచాయతీ ఎస్ఆర్ఎంయు కాలనీలో శుక్రవారం గ్రామస్తులు ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నరసప్ప, అశ్వర్థనారాయణప్ప, జయరాజు హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల పట్టాలకు ఎమ్మెల్యే స్థల పరిశీలన

కదిరి అర్బన్ : కదిరి మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా సర్వేనెంబర్ 21లో పేదలకు పంపిణీ చేస్తున్న ఇళ్ల పట్టాల స్థలాన్ని శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీ నాటికి పేదలకు అందజేస్తున్న ఇళ్ల పట్టాల స్థలాలకు సంబంధించి లేఅవుట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

నల్లచెరువు : పౌర హక్కుల దినోత్సవానికి మండలపరిధిలోనీ పెద్దయల్లంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ లింగన్న, తహశీల్దార్, రవికుమార్ తదితరులు అక్కడి సమస్యల గురించి విచారించారు. ఎవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి రాయచోటి ప్రధాన రహదారి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కదిరి పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ ముందు సిపిఐ ఎంఎల్ అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ కడప జిల్లా కార్యదర్శి గుజ్జుల రమణయ్య, కదిరి డివిజన్ ఇన్‌ఛార్జి రాజేష్ మాట్లాడుతూ ప్రజలు కదిరి నుండి ఎన్‌పి కుంటకు వెళ్ళాలంటే ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈరోడ్డు దుస్థితి అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు పనులు చేపట్టకపోతే ఆదివారం నుండి ఆమరణ నిరహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు నరసింహ, మధు, శివయ్య, గణేష్, వీరప్రసద్, హర్ష, మధుసూదన్, దేవ, శంకర్, మల్లి, మోహన్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

కదిరి టౌన్ : జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలు వడ్డేళ్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ డిమాండ్ చేశారు. అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం వడ్డెర కులస్తులు ఉన్నారని ఎమ్మెల్యే ఎంపీ స్థానాలకు వారికి అవకాశం కల్పించాలని కోరారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం వ్యవస్థాపక సీనియర్ నాయకులు సైదాపురము రమణ, యువనాయకులు సంపంగి గోవర్ధన్, బత్తల రాంప్రసాద్, అల్లుగుండు నారాయణ స్వామి, ఒడిసి పీట్ల సుధాకర్, అఖిల్, కిరణ్, బలపాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి బత్తలపల్లి

రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట చేతికొచ్చి కల్లాలలో ఉన్న వరి పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలని అధికారులు రైతులను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపీడీవో సాయిమనోహర్ శుక్రవారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా, తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ అందరినీ అప్రమత్తం చేశారన్నారు. మండల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



నేపాలి భక్తుల గీతాలాపన

ప్రశాంతి నిలయంలో నేపాలి భక్తుల సందడి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

నేపాల్ దేశానికి చెందిన 5000 మంది సత్యసాయి భక్తులు శుక్రవారం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. పర్తియాత్ర లో భాగంగా తరలి వచ్చిన భక్తులు సాయి కుల్వంత్ సభా మందిరంలో మహా సమాధి వద్ద జ్యోతి వెలిగించి సత్యసాయి మహాసమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేపాల్ లో చేపట్టిన సత్యసాయి ఉద్యమం యొక్క గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు అలపించిన గీతాలు అలరించాయి. అనంతరం విద్యార్థులు నేపాలీ సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. వేలాదిగా తరలివచ్చిన నేపాలి భక్తులతో ప్రశాంతి నిలయం పోటెత్తింది.

బాలయ్య సొంత నిధులతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - హిందూపురం

పురపాలక సంఘంలోని 25వ వార్డులో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర పలు మార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. ఫలితం లేక పోవడంతో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణకు సమస్యను వివరించారు. స్పందించిన బాలయ్య రోడ్డు నిర్మాణానికి అంచన వేయించి, రూ. 1.20 లక్షలతో రోడ్డు నిర్మాణం చేశారు. పూర్తి అయిన రోడ్డును వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, టిడిపి నాయకులు శుక్రవారం పరిశీలించారు.



రోడ్డు పనులను చూపుతున్న టిడిపి నాయకులు

అవగాహనతోనే హెచ్ఐవి నియంత్రణ సాధ్యం



పుట్టపర్తిలో ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్



హిందూపురంలో నిర్వహించిన ర్యాలీ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

హెచ్ఐవి నియంత్రణ అవగాహనతోనే సాధ్యమని ముఖ్యంగా యువతకు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి మొదలైన ఈ ర్యాలీ స్థానిక సత్తెమ్మ గుడి వద్ద మానవహారంగా ఏర్పడి ముగిసింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్‌వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు గత నెల 20వ తేదీ నుంచి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. హై రిస్క్ గ్రూపు వారికి అవగాహన కల్పించేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశామన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలలో జరిగిన సమావేశంలో జిల్లాలో మెరుగైన పనితీరు కనపరిచిన హెచ్ఐవి పరీక్ష కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కదిరి ఏరియా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రిలోని ఐటిపిసి కేంద్రం, చిలమత్తూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హిందూపురం జిల్లా ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రం, బత్తలపల్లి లోని ఆర్ డి టి కేంద్రం, పెనుకొండ జన జాగృతి ప్రివెన్షన్ యూనిట్ వారికి వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, మున్సిపల్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, ఐసిడిఎస్ లక్ష్మి కుమారి, క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, డాక్టర్ కృష్ణయ్య, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, ఎయిడ్స్ నియంత్రణ డిపిఎం వెంకటరత్నం, జన జాగృతి సంస్థ డైరెక్టర్ బలరాం, టిబి యూనిట్ సూపర్‌వైజర్ త్రిలోక్ నాథ్ ఇతర అధికారులు, బుక్కపట్నం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థులు, ఐటిఐ కాలేజీ విద్యార్థులు, మంగళకర విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హిందూపురం : హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సీనియర్ సివిల్ జడ్జి మేడపాటి శ్రీధర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో హిందూ, ముస్లీం ఐక్య వేదిక సంఘాల ఆద్వర్యంలో ముస్లిం నగారా, ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అసుపత్రి మెడికల్ సుపరింటెండెంట్ రోహిల్ కుమార్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి మేడపాటి శ్రీధర్‌తో పాటు అడిషనల్ పబ్లిక్ ప్రాస్యుక్యూటర్ ఇందాద్, వన్‌టౌన్ ఎస్ఐ హరూన్‌బాషా పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమం కోసం పాటుపడుతున్నా వారిని న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు జేఈ వెంకటస్వామి, ఆర్ఎంఒ రుక్మిణమ్మ, ఐసీటీసీ కౌన్సిలర్ బాబు, నవీన్ కుమార్, మారుతీ ప్రసాద్, మౌలానా షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని సప్తగిరి, బాలయేసు కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మేన్ బలరామిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్. జియావుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు. సప్తగిరి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజునాథ్, ఎ.ఒ గంగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఒలు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మండలకేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసాద్, ఫక్రుద్దీన్, సూపర్వైజర్లు రవికుమార్, శ్రీనివాసరెడ్డి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని గీతా మందిరంలో శుక్రవారం ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ కల్పన మాట్లాడుతూ ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, ఎస్ఐ లింగన్న, సిహెచ్ఒ రామచంద్రారెడ్డి, ఎఎన్ఎం సరస్వతి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : యువత మంచి మార్గంలో నడిచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని న్యాయమూర్తులు మీనాక్షి సుందరి, జయలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థ జనజాగృతి కోఆర్డినేటర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటే ఇటు కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుస్మిత మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి పునాదులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, వైద్యసిబ్బంది, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మక్బూల్ హుస్సేన్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర ప్రసాద్ , ఓబులేసు, దస్తగిరి, గంగరాజు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానికఎస్‌డిఆర్ఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సురేష్, రఘునాథ రెడ్డి, ధనుంజయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ హుస్సేన్ ప్రజలకు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కదిరి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అవగాహన ర్యాలీని డాక్టర్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలో కాలేజ్ సర్కిల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎయిడ్స్ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా చిలమత్తూరు మండలం కేంద్రంలో వైద్యఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హర్ష మిత్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.